హైదరాబాద్ వార్త

# పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

## బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజా

మాట్లాడుతున్న ఏసీపీ శంకర్ రాజా

**ధర్నాచౌక్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజా అన్నారు. గురువారం కవాడిగూడలోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్ నందు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహనా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతే లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ తీసుకున్న తరువాతనే వాహనాలు నడపాలని సూచించారు. మైనర్ పిల్లలు వాహనాలు నడుపుతూ ఏదైనా ప్రమాదానికి కారణం అయితే, వారి తల్లి తండ్రులు కూడా బాధ్యులవుతారని, చట్టరిత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్రవాహనా లు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నానునాయక్, స్కూల్ కరస్పాండెంట్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్స్‌పాల్ స్వర్ణలత, ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎస్ఐలు శ్రావణ్‌కుమార్, శ్రీనివాసన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంటనగరాల్లో పోటాపోటీగా... బిజెపి...టిఆర్ఎస్‌ల దిష్టిబొమ్మ దహనానలు

లాలాపేట్‌లో బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి

బర్కత్‌పుర చమాన్ వద్ద ఆందోళన చేస్తున్న బిజెపి శ్రేణులు

**హైదరాబాద్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి కుట్ర చేసిందని ఒవైపు... కాదు.. కాదు టీఆర్ఎస్ఏ తమ పార్టీపై నిందలు వేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపణలు చేస్తూ నగర వ్యాప్తంగా బిజెపి ఒపైపు, టీఆర్ఎస్ నాయకులు మరో వైపు రోడ్లపై దిష్టి బొమ్మలను దగ్ధం చేయడంతో ఒక్కసారిగి నగరంలో రాజకీయ వేడి రాజుకుంది. ఇందుకు మునుగోడు ఎన్నికనే ప్రధాన కారణం అయ్యింది. బిజెపిపై టీఆర్ఎస్, టీఆర్ఎస్‌పై ఒకరిపై ఒకరు పరస్పర విమర్శనలు చేసుకుంటూ దూసించుకుంటున్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తుందనే ప్రచారాన్ని ఖండిస్తూ బర్కత్‌పుర చౌరస్తాలో టీఆర్ఎస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ ఓడిపోతుందనే భయంతో సీఎం కేసీఆర్ ఇలాంటి కార్యక్రమానికి పాల్పడ్డారని మాజీ ఎమ్మెల్యే చింత రామచంద్రారెడ్డి, హైదరాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు ఆరోపించారు. మొదట టీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల్లో గెలుపొంది పార్టీకి రాజీనామా చేయకుండా టీఆర్ఎస్‌లో చేరిన ముగ్గురు ఎమ్మెల్యేలపై సిబిఐ ఎంక్వేరీ చేయాలని వారు డిమాండ్ చేయగా మరో వైపు లాలాపేట్ ప్రధాన రోడ్డులో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి ఆద్వర్యంలో బీజేపీ దిష్టి బొమ్మదగ్ధం చేసి బీజేపీపై వారు మండిపడ్డారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేసింది బిజేపీనే అని మండిపడ్డారు. మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బిజేపి ఇలాంటి భారీ కుట్రకు పాల్పడందన ఆరోపించారు. బీజేపీ చీఫ్ ట్రిక్స్ చేసి అడ్డంగా దొరికిందన్నారు. నిజాయితీగల తమ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజేపి నాయకులను పోలీసులకు పట్టించారని పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టి సారించేనా..?

## ఆక్యూపెన్సీ జారీ అయిన భవనాలపై కమర్షియల్ నిర్మాణాలు

## ఏసీపీల లీలలు, చేతులు మారుతున్న రూ. కోట్లు

**బాలానగర్ జోన్‌ప్రతినిధి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** 25, 26, 27 సర్కిళ్ళలోని కుత్బుల్లాపూర్, గాజుల రామారం, అల్వాల్ సర్కిళ్ళలో భవనాల ఓసీల జారీలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకోవడంతోపాటు ఆక్యూపెన్సీ జారీ అయిన భవనాలపై కమర్షియల్ నిర్మాణాలు వెలుస్తున్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవినీతిని అదుపు చేయడంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండడంలేదు. ఓసీల జారీ కోసం దరఖాస్తు చేసుకున్న బిల్డర్లు, నిర్మాణదారులను నిబందనల్ని బూచిగా చూపిస్తూ కొందరు ఏసీపీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్నట్లు సమాచా రం. ముడుపులు ఇస్తే ఒకలా ఇవ్వకపోతే మరోలా వ్యవహరిస్తూ ముడుపులు ఇవ్వని వారిని ముప్పుతిప్పలు పెడుతున్నారు. బిల్డర్లు, నిర్మాణదారులు ముడుపులు ఇవ్వకుంటే డిప్యూటీ కమిషనర్, ఏసీపీ కార్యాలయాల చుట్టూ కాళ్ళరిగేలా ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితిని సృష్టిస్తున్నారు. భవన నిర్మాణ అనుతుల ద్వారా బల్దియాకు రావాల్సిన నిధుల్ని కొ ందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భవన నిర్మాణ కోసం తీసుకున్న అనుమతుల ప్రకారం భవన నిర్మాణం అయిందా, లేదా అన్న విషయాన్ని పరిశీలించిన తర్వాతనే టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కొన్ని అక్రమ నిర్మాణాలకు కూడా ఆక్యూపెన్సీ పత్రాలను జారీచేస్తున్నారనే ఆరోణలు ఉన్నాయి. ఆక్యుపెన్సీ జారీ చేసిన బహుళ అంతస్తుల భవనాలపై సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు మామూళ్ళు తీసుకుని తిరిగి నిర్మానాలకు అనుమతులు ఇస్తున ్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాము జారీచేసిన ఆక్యూపెన్సీ భవాలపై నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద భవనాల్ని నిర్మిస్తున్నా కొ ందరు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకుని, అక్రమ నిర్మాణాలు సక్రమంగా సాగేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. భవన నిర్మాణ అనుమతులు జారీచేసే టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతి, అక్రమాల కారణంగానే అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమర్షియల్ బహుళంతస్తుల నిర్మాణాలతోపాటు జీప్లస్ టూ వరకు అనుమతులు తీసుకుని ఐదారు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులతో పాటు బిల్డర్లతో కుమ్మక్కైన టౌన్‌ప్లానింగ్ అధికారులు కోట్లు దండుకుంటూ జేబులు నింపుకోవడానికే పరిమితం అయ్యారు. సామాన్య , మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు అనుమతుల కోసం వెళితే లేనిపోని నిబంధనలు చెప్పి ఇబ్బందులు పెట్టే అధికారులు బిల్డర్లు చేపుడుతున్న అ క్రమ వాణిజ్య భవనాల విషయంలో ఎందుకు చూసీ, చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం నివాసాల్లో వాణిజ్య భవనాలను అనుమతి ఇవ్వకూడదు. ఇక్కడ పరిస్థితి అందుకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు 50 శాతానికి పైగా నిబంధనలకు విరుద్ధంగానే జరుగుతున్నాయి. గృహ నిర్మాణాలకు అనుమతి పొంది కమర్షియల్ కాంప్లెక్స్‌లుగా మార్చుతున్నారు. అయితే కమర్షియల్ కాంప్లెక్స్‌లు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్వాహకులు నిర్మాణ సమయంలో పార్కింగ్ స్థలానికి సెల్లార్లు చూపుతున్నారు. ఆ తర్వాత నిబంధనలేవి పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా సెల్లార్లలో కూడా వాణిజ్య అవసరాలకు మడిగెల్ని ఏర్పాటు చేస్తున్నారు. రహదారుల వెంట బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సెల్లార్లు కేటాయించాలని నిబంధనలున్నా అమలవుతున్న దాఖలాలు కనిపిండంలేదు. అనేక ప్రాంతాల్లో భవనాలకు సెల్లార్లు ఉన్నా చాలా వరకు పార్కింగ్ స్థలం వదలడం లేదు. ఈ నేపథ్యంలో బహుళంతస్తుల భవన నిర్మాణదారులు పార్కింగ్ స్థలాన్ని వ్యాపార లావాదేవీలకు కేటాయిస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇలాంటి భవనాల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా నిబంధనలు పాటించకుండా కొత్తగా నిర్మించే కమర్షియల్ భవనాల్ని అడ్డుకోవడంలో అధికారులు ఎందుకు దృష్టి సారించడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల ధన దాహం కారణంగానే అక్రమ అపార్ట్‌మెంట్లు, నిర్మాణాలు పెద్దఎత్తున వెలిశాయి. జిహెచ్ఎంసి నిబంధనల్ని అతిక్రమించినా సరే కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్ణయించిన ముడుపులు ముట్టచెబితే అక్రమ అపార్ట్‌మెంట్లు అయినా, నిర్మాణాలకయినా వెంటనే అధికారుల ఆమోద ముద్రపడుతుంది. దీన్ని బట్టి కొందరు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు జేబులు నింపుకోవడానికే మాత్రమే పరిమితమవుతున్నారని అర్థమవుతుంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టిసారిస్తే ఓ వైపు గ్రేటర్ ఆదాయాన్ని కొల్లకొడుతూ ఓసీలు జారీ అయిన భవనాలపై భవనాల్ని నిర్మిస్తున్న వ్యవహారంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్న కొందరు అసిస్టెంట్ సిటీ ప్లానర్ల (ఏసీపీల)లీలలు బయటపడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# సదర్ సందడి

## ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు

## వైభవంగా సదర్ సమ్మేళనం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** దున్నపోతుల విన్యాసాలు.. యాదవుల చిందులతో సదర్ సమ్మేళనం వైభవంగా కొనసాగింది. సంప్రదాయబద్ధంగా సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందంగా ముస్తాబైన దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. దీపావళి అనంతరం యాదవులు సంబరంగా జరుపుకునే సదర్ ఉత్సవాలు గురువారం రాత్రి నారాయణగూడలో ప్రారంభమయ్యాయి. అందంగా ముస్తాబు చేసిన దున్నపోతులతో విన్యాసాలు చేయించారు. నారాయణగూడ లింగంపల్లిలో రాత్రి 8 గంటలకు యాదవ ప్రతినిధులు సంప్రదాయ బద్ధంగా సదర్ పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. వైఎంసిఎ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్దకు యాదవ సోదరులు ముస్తాబు చేసిన దున్నపోతులను తీసుకొచ్చి ఆశీర్వచనం చేయించారు. సదర్ ఉత్సవాలతో నారాయణగూడ వైఎంసిఎ చౌరస్తా, ఫ్లైఓవర్ రోడ్డు, కాచిగూడ వీరసావర్కర్ చౌరస్తా, ప్రధాన వేదిక ఉన్న బర్కత్‌పుర రోడ్డులోని ఛమన్ చౌరస్తా ప్రజలతో కిక్కిరిసిపోయాయి. విద్యుత్ దీపాలు, తోరణాలతో అలంకరించిన శకటాలు.. వాటిపై అందంగా ముస్తాబై రాజసం ఉట్టిపడే విధంగా నిలబడిన దున్నపోతులు తరలిరావడంతో ఫ్యాషన్ షో పరేడ్‌ను తలపించింది. శిక్షణ ఇచ్చిన దున్నపోతులతో విన్యాసాలు ప్రదర్శించారు. బ్యాండ్ మేళాలతో భారీ ఊరేగింపులతో పాల్గొన్నారు. ఊరేగింపుల ఎదుట దున్నపోతుల యజమానులు, బంధువులు నృత్యాలు, కర్రసాము, కత్తిసాము చేశారు. వేడుకలను తిలకించేందుకు పెద్ద ఎత్తున సందర్శకులు రావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, కార్పొరేటర్లు కన్నె ఉమారమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాన్ బోల్తా పడి ఇద్దరు కూలీల మృతి - ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్‌పై ఘటన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** వ్యాన్ బోల్తాపడి ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోచారం మున్సిపల్ ఇస్మాయిల్‌ఖాన్ గూడలో మంద్ల మాలకొండయ్యకు చెందిన ప్రీకాస్ట్ గోడ సిమెంట్ ఇటుకల ప్రేమ్‌లు తయారీ చేసే కంపెనీలో బీహార్‌కు చెందిన నలుగురు కూలీలు పనిచేస్తున్నారు. ఇటుకలను బండ్లగూ డకు తరలించే క్రమంలో డ్రైవర్ మహేందర్ అశోక్‌లీలాండ్ మినిట్రక్‌లో ఇటుకలు నింపుకొని కూలీలు లలితేష్, సంతోష్‌కుమార్‌రామ్, ఇందాల్‌రా మ్, బీరేందర్‌రామ్‌లతో కలిసి గురువారం బయలుదేరారు. యంనంపేట్ సమీపంలోని శ్రీనిధి కళాశాల వెనుక ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు వద్దకు రాగానే వ్యాన్ అదుపుతప్పి రో డ్డు పక్కకు పల్టీకొట్టింది. లలితేష్ (21), సంతోష్‌కుమార్‌రామ్(29)ల తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. కేసు దర్యాప్తులో ఉంది.

# రచయితకు మంచి సంస్కారం క్రమశిక్షణ వ్యక్తిత్వం ఎంతో అవసరం

## - తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

## - తెలుగు విశ్వవిద్యాలయలో ప్రారంభమైన రసరంజని 'నాటకం వ్రాయడం ఎలా' రచయితల ఉచిత శిక్షణా శిబిరం

సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, సారిపల్లి, యండమూరి, సాయిమాధవ్, కామేశ్వరరావు

**నాంపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మూడుదశాబ్దాల రసరంజని రంగస్థల రంగ ప్రయాణంలో యువ నాటక రచయితలు రావాలన్న ఆకాంక్షతో నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఉభయ తెలుగురాష్ట్రాల నుండి శిక్షణకు 30మంది యువ ఔత్సాహికులు రావడం ఆనందంగా ఉందని, అయితే ఒక రచయితగా ఎంత ఎత్తుకెదగాలన్నా ఎదిగినా సంస్కారం, సంస్కృతి, సంప్రదాయాల అవగాహన అలవాటుతోపాటు స్వీయ వ్యక్తిత్వం, క్రమశిక్షణ చాలా అవసరమని, మంచి ఆలోచనలకు, రచనలు రావడానికి నాందిపలుకుతాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి విశ్వసించారు. ఈ శిక్షణా శిబిరం రచయితలుగా మీరు ఎదగడానికి అవకాశ మెళుకువల తొలిమెట్టని, ఈ మెట్టు ఆసరాగా మరెన్నో ఒడుదుడుకులు అధిగమించి మంచి రచయితలుగా ఆకాశహర్మాలు అధిరోహించి బాగుపడాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇవ్వబోతున్న రచయితల బోధనలను ఆచరిస్తూ వారి నుండి స్ఫూర్తినిపొంది మణిరత్నాల్లాంటి రచయితలుగా ఎదగాలని, మంచి నాటక రచనలు రావాలని ఉద్బోధించారు. కావ్యేషు నాటకం రమ్యం, నాటకాంతం ఈ సాహిత్యమన్నారు కాబట్టి నాటక వ్రాసే ప్రక్రియ తెలిస్తే తక్కిన ప్రక్రియల్నీ సులభమౌతాయని మీకు ఒంటపడితే, మనస్సు కెక్కి హృదయానికి తట్టితే రచనల్లో విజయం సాధించినట్లేనని డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రముఖ సంస్థ రసరంజని, హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సమన్వయంతో మొట్టమొదటిసారిగా విశ్వవిద్యాలయంలో 5రోజులపాటు నిర్వహించ తలపెట్టిన 'నాటకం వ్రాయడం ఎలా' రచయితల ఉచిత శిక్షణా శిబిరం గురువారం ఉదయం వైభవంగా ప్రారంభమైంది. డా. అక్కినేని నాటక కళాపరిషత్తు అధ్యక్షుడు సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా సినీదర్శకుడు అల్లాణి శ్రీధర్, సినీరచయితలు యండమూరి వీరేంద్రనాథ్, శంకరంమంచి పార్థసారథి, బుర్రా సాయిమాధవ్, యు.సుబ్బరాయశర్మ, డా. కోట్ల హనుమంతరావు, శిబిర సమన్వకర్త శ్రీశైలమూర్తి తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనంచేసి నాటకం రచయితల ఉచిత శిక్షణా శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించగా ముందుగా సభకు రసరంజని ప్రధాన కార్యదర్శి ముట్నూరు కామేశ్వరరావు స్వాగతం పలికారు. అధ్యక్షోపన్యాసంలో సారిపల్లి కొండలరావు రసరంజని సంస్థ ఔత్సాహిక యువనాటకం రచయితలకు ఉచితంగా 5రోజుల శిక్షణా శిబిర మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టి నేడు శ్రీకారం చుట్టడం హర్షదాయకమని సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. శ్రీశైలమూర్తి శిబిర శిక్షణాక్రమాన్ని పరిచయం కావిస్తూ నాటక రచయితలైతే ఏ రచనలైనా సులువుగా చేయొచ్చని స్పష్టం చేశారు. యండమూరి వీరేంద్రనాథ్ నాట్యానికి గురువున్నట్లే రచనలకు శిక్షణా గురువుండాలన్నది తన ఖచ్చితమైన అభిప్రాయమని, నాటక రచయితలకు క్రమశిక్షణ అంకితభావమెంతో అవసరమని స్పష్టం చేశారు. కథల్లో, నవల్లోలేని ఆనందం నాటక రచనల్లో ఉంటుందని పార్థసారథి అన్నారు. ప్రతీ రచయిత రచనకి వాస్తవ సమాజ స్పందన అత్యవసరమని సాయిమాధవ్ అన్నారు.

# నాసీరకం వాచర్..డేంజర్

## సిటీలో వరుసగా గ్యాస్ పేలుడు ఘటనలు

## దృష్టిసారించని ఆయిల్ కంపెనీలు

## ప్రతి రెండేళ్ల కోసారి తనిఖీ చేయించాలంటున్న నిపుణులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** నగరంలోని హయత్‌నగర్‌కు చెందిన ప్రసాద్ వంట గ్యాస్ బుక్ చేయడంతో సిలిండర్ డోర్ డెలివరీ అయ్యింది. కొత్త సిలిండర్ రీఫిల్‌కు రెగ్యూలేటర్ అమర్చిన కొన్ని గంటల తర్వాత గ్యాస్ లీకేజీ అవుతున్న వాసన వచ్చింది. పైప్‌ను పరిశీలిస్తే అంతా సవ్యంగా కనిపించింది. రెగ్యూలేటర్ కింద నుంచి గ్యాస్ లీకవుతున్నట్లు గమనించి తక్షణమే దానిని తొలగించి తిరిగి సీల్‌మూత బిగించారు. గ్యాస్ ఏజెన్సీకి ఫోన్ చేస్తే మరుసటి రోజు సంబంధిత నిపుణుడు వచ్చి తనిఖీ చేసి సిలిండర్ నాజిల్‌లోని వాచర్‌ను అమర్చాడు. రూ. 300 ఛార్జీలు వసూలు చేశాడు. సిలిండర్ నాజిల్‌లో వాచర్ సమస్య ఎందుకు వస్తుందని అడిగితే వాచర్ నాసిరకంతోపాటు రెగ్యూలేటర్‌తోనూ సమస్యగా పేర్కొన్నాడు. ఇది ఒక ప్రసాద్ సమస్యే కాదు...నగంరలోని వేలాదిమంది వినియోగదారులు గ్యాస్ లీకేజీ సమస్య ఎదుర్కొంటున్నవారే ...కొత్త సిలిండర్ బిగించే సమయంలో రెగ్యూలేటర్, సిలిండర్ నాబ్‌ల నుంచి గ్యాస్ లీకవుతూ ఉంటుంది. తాజాగా సిలిండర్ నాజిల్‌ని వాచర్‌నుంచి కూడా లీకేజీలు బయటపడుతున్నాయి. నిపుణులు వచ్చి పరిశీలిస్తే గానీ గుర్తించలేని పరిస్థితి. అప్పటి వరకు సిలిండర్ సీల్‌ను మూసి ఉంచాల్సి ఉంటుంది. ఇటీవల ఇలాంటి ఘటనలు సంభవిస్తున్నాయి. నాజిల్‌లో నాసిరకం వాచర్‌లు అమర్చడం లీకేజీలకు కారణమవుతున్నాయని కొన్ని సమయాల్లో రెగ్యూలేటర్ ఒత్తిడితోనూ వాచర్ కదిలి గ్యాస్ లీకేజీ అవుతుందని వారంటున్నారు. సిలిండర్ రిఫిల్ సమయంలోనే అయిల్ కంపెనీలు వాటిని పరిశీలిస్తే సమస్య ఉత్పన్నం కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే కంపెనీలు మాత్రం కేవలం తాత్కాలిక ఉపశమనం కోసం వాచర్లను మార్చుతుందే తప్ప శాశ్వత పరిష్కారం కోసం చొరవ చూపడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**లీకేజీకి కారణాలు :** ఎక్కువశాతం సిలిండర్, స్టౌవ్‌లను కలుపుతూ ఉండే రబ్బర్ ట్యూబ్‌ద్వారా లీకేజీలు ఉంటాయి. ఇది అటు సిలిండర్‌కు, ఇటు స్టౌవ్‌కు అతికే ప్రాంతాల్లో ఏదోఒకచోట నుంచి లీక్ అయ్యే ప్రమాదం ఉంది. సాధారణంగా స్టౌకు అనుసంధానించే చోట వేడివల్ల ఈట్యూబ్ సాగేగుణం కోల్పోతుంది. ఫలితంగా పెళుసుదనం సంతరించుకుని పగుల్లు ఏర్పడతాయి. కేవలం గుండుసూది మొన పరిమాణంలో రంధ్రం ఏర్పడి దీనిలోంచి గంటకు ముప్పావు నుంచి కేజిన్నర వరకు గ్యాస్ లీక్ అవుతుంది. మెల్లమెల్లగా ఇల్లంతా వ్యాపిస్తుంది. ఎల్పీజీకి వ్యాకోచ శక్తి ఎక్కువ, లీకేజీతో వ్యాపించి ఉన్న గ్యాస్‌కు ప్రేరణ లభించగానే ఒక్కసారిగా మంట అంటుకుంటుంది. ఇలా అంటుకున్న సందర్భంలో విస్తరించి ఉన్న గ్యాస్ 12వేల రెట్లు వ్యాకోచిస్తుంది. అంటే కేజీ గ్యాస్ లీకై ఉంటే ..మంట అంటుకున్న వెంటనే అది 12వేల కేజీల వరకు వ్యాకోచిస్తుంది. ఫలితంగానే గ్యాస్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

**రెండేళ్లకోసారి తనిఖీ చేయించాలి :** గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో 40లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో ప్రతినెలా 18లక్షల వరకు రీఫిల్ బుకింగ్‌లు అవుతుంటాయి. ప్రతి నెల 2వేలకు పైగా కొత్తకనెక్షన్లు తీసుకుంటున్నారు. వినియోగం పెరుగుతున్నంతగా...తనిఖీలు జరగడం లేదు. డిస్ట్రిబ్యూటర్ ఈమేరకు అవగాహాన కల్పించడం లేదు. తనిఖీలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలు నివారణతో పాటు ఆకస్మాత్తుగా జరిగే ప్రమాదాల్లో నష్టపరిహారం పొందవచ్చు. గ్యాస్ ఏజెన్సీల సమాచారం మేరకు లేదా స్వచ్ఛందంగా వినియోగదారులే రెండేళ్లకోసారి తనిఖీ చేయించాలి. ఇందుకు ఒక్కో ఏజెన్సీ కేవలం రూ.180 నుంచి 240 వసూలు చేస్తుంది. వినియోగదారులు గ్యాస్ పైపు, లైటర్, రెగ్యూలేటర్, పొయ్యి తదితర వస్తువులు ఐఎస్ఐ మార్కు ఉన్నవే వాడాలి.

## ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి విడిపించండి

**నార్సింగి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** గండిపేట్ మండలం కోకాపేట్‌లో రూ.రెండున్నర కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి విడిపించాలని పుర ప్రముఖులు యాదగిరి, హరిశంకర్, ఆంజనేయులు, గణేష్‌రెడ్డి, రాము యాదవ్ తదితరులు డిమాండ్ చేశారు. గురువారం కోకాపేట్‌లోని వార్డు కార్యాలయం వద్ద పుర ప్రముఖులంతా కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు అధికారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావి తరాల అవసరాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు, పాలకులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతుండడం దారుణమని మండి పడ్డారు. పదేళ్ల క్రితం అప్పటి గ్రామ కార్యదర్శిలు దీపలత, గిరిజలు 250.గజాల గ్రామ కంఠం భూమిని కబ్జా కాకుండా ఉండేందుకు ఫెన్సింగ్ వేయించారని, అక్కడే ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా ఏర్పాటు చేయించారని తెలిపారు. పాలకులు, అధికారులు ప్రజల బాగు కోసం లోచించకుండా తమ స్వార్థం కోసం సర్కారు భూమిని స్వాహా చేస్తున్న కబ్జాదారులకు వత్తాసు పలుతుండడం దారుణమని మండి పడ్డారు. వీరిద్దరి అండతోనే కబ్జాదారులు రెండు షెటర్లను నిర్మించారని మండి పడ్డారు. మున్సిపల్ కమీషనర్‌కే ఈ సమస్యను పరిష్కరించాలని కోరితే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శాంతియుతంగా తాము నిరసన వ్యక్తం చేస్తున్నామని, అధికారులు స్పందించి సర్కారు భూమిని కబ్జాదారుల చెర నుంచి విడిపించాలని, లేదంటే గ్రామ పెద్దలు, ప్రజలమంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. యాదయ్య, తిమ్మయ్య, మైపాల్, సూరప్ప, పాల్గొన్నారు.

# రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** గాంధీనగర్ డివిజన్‌లో గుంతలమయంగా మారిన రోడ్లను అభివృద్ధిచేయబోతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ. పావనీ వినయ్‌కుమార్ అన్నారు. రూ.43 లక్షల వ్యయంతో డివిజన్ పరిధిలోని ఏఎంపీఎం హోటల్, చిన్నాబజార్ నుంచి ఆంధ్రాకేఫ్ చౌరస్తా వరకు ఉన్న నిర్మించతలపెట్టిన రోడ్డు అభివృద్ధి పనులను జీహెచ్‌ఎంసి ఏఈ శ్రావణి, ఇన్స్‌పెక్టర్ మహేష్‌లతో కలిసి కార్పొరేటర్ పావనీ వినయ్‌కుమార్ పరిశీలించారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నట్లు వివరించారు. డివిజన్‌లో పెండింగ్‌లోఉన్న పనులతో పాటు మంజూరు చేయాల్సిన రోడ్డు నిర్మాణాలకు సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోబిజెపి నగర నాయకుడు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్, నేతలు పి.నర్సింగరావు, ఆకుల సురేందర్, సాయికుమార్, అరుణ్‌కుమార్, సాయిసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న పావనీ వినయ్‌కుమార్

# ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

## అంబర్‌పేట్ ఎమ్మార్వోకు కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** గోల్నాక డివిజన్‌లోని కమలానగర్ మూసి పరివాహక ప్రాంతాల్లోని ప్రభుత్వ భూమి కబ్జాలకు పాల్పడుతున్న టువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అంబర్‌పేట్ ఎమ్మార్వో సిహెచ్ లలితను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కమలానగర్‌లోప్రభుత్వం సంబంధించిన భూమి మూడెకరాలు ఉన్నదని దీనిపై ఎంతోమంది కన్నేసి కబ్జాలకు పాల్పడుతున్నారని తమ దృష్టి వచ్చిందన్నారు. ఈ భూమిపై కొంతమంది బడానేతలు రాజకీయం చేస్తూ ఇళ్లు కట్టేందుకు యత్నిస్తున్నట్లు తమ దృష్టికి కి వచ్చిందన్నారు. కావున ప్రభుత్వ భూమికి రక్షణగా ప్రహరి గోడను నిర్మించి పేద ప్రజలకు మాయమాటలు చెప్పి మోసాలకు గురిచేస్తున్న కబ్జాదారులపై కేసులు పెట్టాలని అన్నారు. అలాగే కమలానగర్ చుట్టు ప్రక్కల పార్కు లేనందున ఇక్కడ పార్కునిర్మిస్తే కమలానగర్‌తోపాటు, తులసీరామ్‌నగర్, గంగానగర్, మారుతీనగర్, శాంతినగర్, శంకర్ నగర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

# యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్ద బీజేపీ టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య భారీ ఘర్షణ

**యూసుఫ్‌గూడ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** బీజేపీ, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్ద భారీ ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణ తీవ్రస్థాయికి చేరుకోవడంతో జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టారు. బీజేపీ నాయకులు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ఆరోపిస్తూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ కార్యకర్తలు మోడీ దిష్టిబొమ్మను దహణం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, కార్పొరేటర్లు, నాయులు స్వయంగా పాల్గొని మోడీ దిష్టిబొమ్మను దహణం చేసినందున విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ దిష్టిబొమ్మను దహణం చేయాలని ఒక ప్రాంతానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి బృందం, అడిషనల్ డీసీపీ ఇక్బాల్ సిద్దికి, ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ హరిచంద్రారెడ్డి బృందం ఘర్షణ పడుతున్న ప్రాంతానికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టి పంపించివేశారు. పోలీసులు రాకముందే ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. అనంతరం ఇరువర్గాల వారు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవటం జరిగింది. సమయానికి పోలీసులు స్పందించి ఇరువర్గాలను చెదరగొట్టడంతో పెద్దప్రమాదం తప్పింది. సుమారు రెండు గంటల పాటు యూసుఫ్‌గూడ ప్రధాన రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# బిజెపిపై వచ్చిన ఆరోపణలపై నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోతుందన్న భయంతోనే చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని బిజెపి మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కొరడాల నరేష్ ఆరోపించారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్‌లో బిజెపి పార్టీపై వచ్చిన ఆరోపణలపై నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ కొరడాల నరేష్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల రిపోర్ట్ ఇంటెలిజెన్స్ ద్వారా తెలుసుకుని టిఆర్ఎస్‌కు ఓటమి తప్పదని భావించి బిజెపిని ఓడించలేక టిఆర్ఎస్ పార్టీ చిల్లర పనులను చేస్తుందని అందులో భాగమే ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తుందనే నాటకానికి తెరలేపారని ధ్వజమెత్తారు. భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల పార్టీ అని ఎమ్మెల్యేలకు డబ్బులిచ్చి కొనే అవసరం బిజెపికి లేదన్నారు. అలాంటి లుచ్చా రాజకీయాలు చేసే అలవాటు టిఆర్ఎస్ పార్టీకి ఉంటుందని దమ్ము, ధైర్యం ఉంటే మునుగోడులో ప్రజాస్వామిక పద్ధతిలో కొట్లాడాలని ఇలాంటి చిల్లర పనులతో ప్రజలను మోసం చేసి ప్రలోభాలతో గెలవలేరని బిజెపికి మునుగోడులో ఉన్న ప్రజారాధనను చూసి టిఆర్ఎస్‌కు వణుకు పుడుతుందని అన్నారు. తప్పుడు, నీచ రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని మునుగోడు ఫలితంతో కెసిఆర్ కుటుంబ రాజకీయానికి స్వస్తి పలుకుతారని అన్నారు.

కెసిఆర్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

# ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి కుట్ర

## - నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బిజెపి భారీ కుట్రపన్నుతోందని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి ఆరోపిం చారు. మంత్రి కెటీఆర్ ఆదేశాల మేరకు లాలాపేట్ ప్రధాన రోడ్డులో టీఆర్ఎస్ ఆద్వర్యంలో బిజెపి దిష్టిబొమ్మను దగ్ధం చేసి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి అధికార దాహంతో, ధనబలంతో, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చేసిన కుట్రను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలన్నారు. ఇలాంటి నీచమైన రాజకీయాలను మరోసారి పునరావృతం చేయవద్దని హితవుపలికారు. కొట్లాది సాధించుకున్న రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి కుట్రలో బాగమే ఇది అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నా బిజెపికి ప్రజలే మునుగోడు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మూనుగోడులో ఓడిపోతామనే భయంతోనే ఇంత నీచానికి బిజెపి పాల్పడిందన్నారు. ఇతర రాష్ట్రాలల్లో కూడ బిజెపి ఇదేవిదంగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబాల రమేష్, పరుశురాం, ఖాజ, బలరాం, లింగం, మల్లికార్జున్, సిహెచ్ సునిల్, వంజరి వెంకటేష్, మధుబాబు, వియజ, ప్రమీళ, మంజుల, ఇందిర, మణెమ్మ పాల్గొన్నారు.

లాలాపేట్ లో బిజెపి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మోతె శోభన్‌రెడ్డి

# 29నుంచి అఖిలభారత బ్రాహ్మ సమాజం సమావేశాలు

## - అధ్యక్ష కార్యదర్శులు సి.హెచ్ కేశవ్ చంద్, అజయ్‌గౌతమ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** అఖిలభారత 131వ బ్రహ్మసమాజం సమావేశాలకు భాగ్యనగరం వేదిక కానుంది. ఈనెల 29నుంచి రెండురోజులపాటు హైదరాబాద్ రాంకోఠిలో ని ఈడెన్‌బాగ్ కచ్చిభవన్‌లో అఖిలభారత బ్రహ్మసమాజం సమావేశాలు భారీ ఎత్తున జరగనున్నాయని దక్కన్ బ్రాహ్మ సమాజం అధ్యక్ష కార్యదర్శులు సి.హెచ్ కేశవ్ చంద్, అజయ్‌గౌతమ్‌లు తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దక్కన్ బ్రహ్మోసమాజం – ఆంధ్రబ్రహ్మసమాజం సంయుక్త ఆధ్వర్యంలో 27ఏళ్ల తర్వాత జరగనున్న ఈసమావేశాల్లో ఎక్కువగా యువత భాగస్వాములయ్యేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశభవిష్యత్, సామాజిక సంక్షేమం యువత, బాలలపై ఆధారపడి ఉందనే ఉద్దేశ్యంతో ఈనిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. రాజారామ్ మోహన్‌రాయ్ స్థాపించిన బ్రహ్మోసమాజం అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చేలా "భవిత కు ప్రోది "అనే నినాదంతో సమావేశాలకు రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. 29న ఉదయం 9గంటలకు తెలంగాణ మానవహక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య లాంఛనంగా ప్రారంభిస్తారని, హైకోర్టు న్యాయవాది పద్మావతి రాహుల్ శాస్త్రీ, ఆలిండియా బ్రహ్మోసమాజం అధ్యక్షులు డాక్టర్ అరూప్ కుమార్, బ్రహ్మోసెంట్రల్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ పూడిపి కృష్ణ, కార్యదర్శి సౌరవ్‌డే పాల్గొంటారని తెలిపారు. ఈసమావేశంలో డిజిటల్ మీడియా వ్యవనం నుంచి యువతను బయటకు తీసుకువచ్చేందుకు బ్రాహ్మ సమాజం పోషించాల్సిన అత్యవసర పాత్ర, మస్క్రీష్కమ్, అంతరదృష్టి, విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధ ఆలోచనా సరళి, సమాజంలో రాజకీయాలు సృష్టిస్తున్న ప్రభావంతో చిన్నారుల నైతిక విలువలు, సామాజిక విలువలు కాపాడటంతో బ్రహ్మోసమాజం నిర్వహించాల్సిన బాధ్యత తదితర అంశాలపైయ విస్తృతంగా చర్చించనున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో సీనియర్ బ్రహ్మోసమాజం సభ్యులు డాక్టర్ జోత్స్న, ఇలియాస్ అహ్మద్, డి.మధుబిందు, ప్రవీణ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కేశవ్ చంద్, అజయ్‌గౌతమ్

# జూపార్కులోని రెండు పులులను దత్తత తీసుకున్న ఎన్ఎండిసి

**చార్మినార్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** నెహ్రూ జూలాజికల్ పార్కులోని రెండు రాయల్ బెంగాలీ టైగర్లను ఒక సంవత్సరం పాటు హైదరాబాద్ ఎన్ఎండిసి లిమిటెడ్ దత్తత తీసుకుంది. ఎన్ఎండిసి (హైదరాబాద్) లిమిటెడ్ చైర్మన్, ఎండి సుమిత్ దేబ్ గురువారం జూపార్కులో జరిగిన కార్యక్రమంలో రెండు లక్షల రూపాయల చెక్కును క్యూరేటర్ ఎస్‌రాజశేఖర్‌కు అందజేశారు. పార్కులో ఎన్ఎండిసి అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలతో ఎన్ఎండిసి ఈడి బి.సాహూ, డైరెక్టర్ అమితావా ముఖర్జీ, ఈడి జయపాల్ రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిత్ కుమార్, జూపార్కు క్యూరేటర్ రాజశేఖర్, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్.హకీం, అసిస్టెంట్ క్యూరేటర్లు శ్రీ దేవి సరస్వతి, లక్ష్మణ్, ఎ.సతీష్ బాబు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జూపార్కు డి.నాగరాజ్‌తో పాటు జూపార్కు ఉద్యోగులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురాగోపాల్

# కమ్యునిటీ హాల్ స్లాబ్ పనులు ప్రారంభం

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** అడిక్‌మెట్ డివిజన్ పరిధిలోని పద్మాకాలనీలో స్థానిక కమ్యునిటీ హాల్ రెండవ అంతస్తు స్లాబ్ పనులను గురువారం ముషీరాబాద్ ఎమ్మెల్యే మురాగోపాల్ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి బడ్జెట్ నుంచి మంజూరైన రూ.30లక్షలతో ఈ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, పద్మాకాలనీ హౌజింగ్ సొసైటీ కార్యదర్శి రూపేందర్, మనోహర్, శైలేష్, రూప, సరస్వతి, విజయలక్ష్మి, శంకర్ గౌరీ, రఘురామ్, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి, బిజెపి నేత కొండపల్లి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# మారేడ్‌పల్లిలో సదర్

**అడ్డగుట్ట, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** బుదవారం రాత్రి సీతా, సన్నియాదవ్‌ల ఆధ్వర్యంలో మారేడ్‌పల్లిలో నిర్వహించిన సదర్ వేడుకలకు యాదవ సంఘం నేత సి. కృష్ణయాదవ్(గొల్లకిట్టు) సికింద్రాబాద్ పార్లమెంట్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్‌లతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతులతో సన్నియాదవ్, సి. కృష్ణయాదవ్‌లు విన్యాసాలు చేయించారు. ఈ సదర్ ఉత్సవాలలో వివిధ రకాల కళా బృందాలు పాల్గొన్నాయి.

**కంటోన్మెంట్ :** న్యూబోయిన్‌పల్లి చిన్నతోకట్టలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు నవీన్ యాదవ్, కార్తిక్‌యాదవ్, జగ్గుయాదవ్‌ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యాక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యాక్రమంలో జేపీ యువసేన సభ్యులు శశి, మౌలా, మహేందర్, సాయితేజ, చోటు, సిరాజ్, శాకిట్, అర్షబ్, జావీద్, పవన్, పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

**నార్సింగి, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మునుగోడు ఎన్నికల్లో ఓడిపోబోతున్నట్లు అందుతున్న సర్వే ఫలితాలతో రాజకీయంగా సమాధి కాబోతున్న బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగజారుడు తనానికి పరాకాష్టనే మొయినాబాద్ ఫాంహౌస్ ఎమ్మెల్యేల కొనుగోలు కథ అని బీజేపీ నార్సింగి మున్సిపల్ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. గురువారం నార్సింగి చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేపిపై అతస్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు బిక్షపతి యాదవ్, మల్లారెడ్డిలు మాట్లాడుతూ రోజు రోజుకు పడిపోతున్న తమ గ్రాఫ్‌ను పెంచుకునేందుకు ఈ కొనుగోలు డ్రామా ఆడారని, అక్కడా కూడా చతికిల పడిపోయారని పేర్కొన్నారు. నలుగురు ఎమ్మెల్యేలకు రూ.400కోట్లు ఇచ్చేందుకు బీజేపీ బేరమాడి అడ్డంగా బుక్కైందని తన మీడియాలో బ్రేగింగ్ న్యూస్ వేయించుకున్న కేసీఆర్, దానికి సంబంధించిన ఒక్క ఆధారంను కూడా చూపెట్టలేకపోయారని తెలిపారు. ఇంత వరకు పోలీసులు సంఘటనా స్థలం నఉంచి స్వాధీనం చేసుకున్నామని ఒక్క రూపాయిని కూడా చూపించలేదన్నారు. ఈ వ్యవహారం అంతా బెడిసి కొట్టడంతో మీడియాతో ఎవరూ మాట్లాడవద్దని కేటీఆర్ ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. బీజేపీని బదునాం చేసేందుకు యత్నించబోయి బిఆర్ఏస్ నాయకులు బొక్కబోర్ల పడ్డారని, ఈ వ్యవహారమంతా ప్రసార సాధనాలలో చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఇక బీఆర్ఏస్ నాయకులు రాజకీయంగా బిస్తర్లు సదురుకోక తప్పదని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ డ్రామాలో దోషులు ఎవరు? దీని వెనుకాల ఉండి ఆడించింది ఎవరూ? అన్న అంశాలు తేలాలంటే సీబీఐచేత విచారణ చేపట్టాలని, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీ చేత విచారణ చేపట్టాలని అప్పుడే అసలు దోషులు వెలుగులోకి వస్తారని డిమాండ్ చేశారు. మునుగోడులో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిచి బీఆర్ఏస్ నాయకుల చెంపచెల్లుమనిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీరప్ప, కృష్ణ, బుచ్చిరెడ్డి, గణేష్, శ్రీనివాస్, శివరాజ్, శ్రీనివాస్, నరసయ్య, హంసరాజు, సురేందర్, అనిల్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి చౌరస్తాలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

**నిజాంపేట్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్స్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, ఎలాగైనా గెలవాలనేపట్టు దలతో నీచ రాజకీయాలకు పథకాలు వేస్తున్నారని అందులో భాగమే ఎమ్మెల్యేల కొనుగోలు డ్రామాను తెరపైకి తీసుకొచ్చి బీజేపిపార్టీపై బురద జల్లె ప్రయత్నం చేస్తున్నారని నిజాంపేట్ బిజేపి నాయకులు మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేటమున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం బిజేపి నాయకులు కేసీఆర్ దిష్మిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజేపి నాయకులు మాట్లాడుతూ బీజేపి పార్టీపై బురద జల్లడానికి టీఆర్ఎస్ పార్టీ కొత్త రకం డ్రామాలు చేస్తోందని, మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడిపోతామని భయం పట్టుకున్న టీఆర్ఎస్ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కేసీఆర్ బిజేపి పార్టీ అధిష్ఠానం టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తున్నాయని సరికొత్త కుట్రకు తెరలేపారన్నారు. బుధవారం రాత్రి వికారాబాద్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫాంహౌస్‌లో టీఆర్ఎస్‌కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బిజేపి అధిష్ఠానం తరపున ముగ్గురు వ్యక్తులను పంపించిందని పోలీసులకు సమాచారం అందించి వారి నుంచి 15కోట్లు స్వాధీనం చేసుకున్నామని బిజేపి పై అబద్ధపు ప్రచారాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నిజంగానే బిజేపి పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలుకు ప్రయత్నాలు చేస్తుందని టీఆర్ఎస్ పార్టీ ఆరోపణలు చేసే ముందు ఆధారాలు భయటపెట్టాలని డిమాండ్ చేయడంతో పాటు కేసీఆర్ దిష్మిబొమ్మను దహనం చేశారు. చిల్లర రాజకీయాలు చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ నామ రూపాలు లేకుండా తెలంగాణ పొలిమేర వరకు తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బిజేపి అధ్యక్షుడు ఆకుల సతీష్, బిజేపి నాయకులు అమలేశ్వరి, దాసి నాగరాజు, డాక్టర్ రాజు, ప్రొఫెసర్ చంద్రమౌళి, రంపంకాశి, గొల్ల కృష్ణ, నరేంద్ర, అరుణ్‌రావు, సత్యనారాయణ, మదన్‌గౌడ్, కుమార్ గౌడ్, రాము, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

# బాలానందం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభాపాటవ పోటీలు

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** బాలానందం ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలానందం 83వ వార్షికోత్సవం సందర్భంగా నవంబరు 13వతేదీ నుంచి జంటనగరాలకు చెందిన బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటవ పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి జెవి.కామేశ్వరి వివరించారు. రామదాసు కీర్తనలు, లలిత సంగీతం, అన్నమాచార్య కీర్తనలు, భరతనాట్యం, కూచిపూడి నృత్యం, చిత్రలేఖనం తదితర అంశాలలో ఈ పోటీలుంటాయని, ఇతర వివరాలకు ఉదయం 11 గంటల నుంచి మూడున్నర గంటల వరకు నేరుగా 040-27561443 సంప్రదించవచ్చని లేదా నారాయణగూడలోని తమ కార్యాలయంలో తెలుసుకోవచ్చని, ఈ పోటీలలో 2వ తరగతి 9వ తరగతి వరకూ చదువుతున్న బాలలు పాల్గొనడానికి అర్హులు అని అన్నారు.

# బిజెపి దిష్టి బొమ్మ దహనం

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

బిజెపి, కిషన్‌రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేస్తున్న దృశ్యం

బిజెపి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బిజెపి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్పొరేటర్

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కార్పొరేటర్ సామల హేమ

బిజేపీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సాయన్న

దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దీపాంకర్ పాల్

వారాసిగూడ చౌరస్తాలో బిజేపి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కంబిశైలజ తదితరులు

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టిఆర్ఎస్ శ్రేణులు

దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

**మెహిదీపట్నం, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** మునుగోడులో టీఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవరు అడ్డుకోలేరని టీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. టీఆర్ఎస్ పార్టీకి చెందిన 4 ఎమ్మెల్యేను ప్రలోబపెట్టి బీజేపీలో చేర్చుకోవాలని చూడడాన్ని నిరసిస్తూ గురువారం గుడిమల్కాపూర్ చౌరస్తా వద్ద బీజేపీ దిష్టి బోమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఠాకూర్ జీవన్‌సింగ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా చెల్లవన్నారు. ఈ కార్యక్రమంలో జియాగూడ మాజీ కార్పొరేటర్ మిత్ర క్రిష్ణ నాయకులు కావూరి వెంకటేష్, కె. శేఖర్‌రెడ్డి, శ్రీదర్‌సాగర్, అంబటి శ్రీనివాస్, పట్లూరి రఘు, క్రిష్ణ దాస్,రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** బిజెపి అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కోనుగోలుకు వ్యతిరేకంగా గురువారం అంబర్‌పేటలోని ఆలీకేఫ్ వద్ద ఆనేక మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బిజెపికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిజెపి తప్పుడు విధానాలను మానుకోవాలని, ప్రజలను మోసం చేయరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**చిక్కడపల్లి :** టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, కుట్రలు చేసిన బిజెపి పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమం గాంధీనగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే మురాగోపాల్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, మాజీ కార్పొరేటర్ ముఠాపద్మా నరేశ్, నేతలు మాచర్ల పద్మజ, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎర్రం శ్ర

# మార్కులు తక్కువ వచ్చాయని.. తల్లి మందలింపుతో విద్యార్థిని ఆత్మహత్య

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** చిన్నపాటి కారణాలతో కొందరు విద్యార్థులు బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పరీక్షల్లో ఫెయిల్ అయ్యామనో, మార్కులు తక్కువగా వచ్చాయని, ఇంట్లో మందలించారనే కారణాలతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాల్సిన విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం భాధాకరం. తాజాగా బిఎస్సీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బోనాస్ర మార్కులు తక్కువ వచ్చాయని తల్లి మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ మేరకు ఇన్స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం నెహ్రూనగర్‌లో బీహార్‌కు చెందిన ఆశిత్, మౌనాలి దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఒక్కగానొక కుమార్తె అయిన బోనాస్ర (19) బిఎస్సీ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో పరీక్షా ఫలితాలు రాగా అందులో మార్కులు తక్కువగా వచ్చాయని తల్లి మందలించిందని వారు నివసిస్తున్న ఇంటిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు తల్లిదండ్రులను విచారించి కేసు నమోదు చేసుకుని బోనాస్ర మరణించడానికి గల కారణాలేంటనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతురాలు విద్యార్థిని బోనాస్ర

# బిజెపి దిష్టిబొమ్మ దహనం

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** సనత్‌నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట డివిజన్ మైత్రివనం సత్యం థియేటర్ దగ్గర కొనుగోలు వ్యవహారం చేసినందుకు నిరసనగా గురువారం అమిత్‌షా అండ్ బిజెపి పార్టీ దిష్టిబొమ్మను అమీర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారితో పాటు తెరాస నాయకులు కలిసి తగలబెట్టారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ కులమతాలను వాడుకుంటూ రాజకీయాలు చేయడం బిజెపికి అలవాటుగా మారిందని, మునుగోడులో రాజకీయ అలజడి సృష్టిద్దామని స్వామీజీలను ఉపయోగించి రాజకీయం చేద్దామని చూశారన్నారు. హిందూ సమాజం ఈ రోజు సిగ్గుపడాల్సిన రోజు అని స్వామీజీలు బహిరంగంగా డబ్బులతోటి రాజకీయ నాయకులు కొనుగోలు చేయడం చూశారు. హిందూ సమాజాన్ని బిజెపి పార్టీ ఏ మేరకు దిగజార్చిందో దీనికే ఉదాహరణ అన్నారు. రాజకీయ ప్రచారంలో టిఆర్ఎస్‌ని వాడుతున్నారు రాజకీయ నాయకులను కొనడానికి స్వామీజీలను వాడుతున్నారు ఇంత నీచ స్థితికి దిగజారడంలో బిజెపి పార్టీ సిద్ధమయిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, సీనియర్ నాయకులు అశోక్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, గులాబ్‌సింగ్, కూతురు నరసింహా, సత్యనారాయణయాదవ్, కట్ట బలరాం, హరిసింగ్‌జాదవ్, సంపత్, రాజు, లక్ష్మీ, విజయదుర్గ, లత, అనిత, అరుణ, రాణికౌర్, జ్యోతి టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపి దిష్టిబొమ్మనుదహనం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**యూసుఫ్‌గూడ :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ఎమ్మెల్యేలను డబ్బుతో కొనాలని ప్రయత్నించటం సిగ్గుచేటు అని టీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. బీజేపీ ప్రభుత్వ కుటిల రాజకీయాలకు నిరసనగా టీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం యూసుఫ్‌గూడ బస్తీ చౌరస్తాలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహణం చేసి ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ బీజేపీ పెద్ద అవినీతి పార్టీ అని పేర్కొన్నారు. అనేక రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లుగా కొనాలని చూడటం ఆపార్టీ నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఇక్కడ అలాంటి పప్పులు ఉడకవని తెలంగాణ ప్రజలు ఎమ్మెల్యేలు మీలాంటి పార్టీలకు లొంగరని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడా జరగనన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరగడాన్ని చూస్తున్న ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. బండి సంజయ్ లాంటి పిచ్చోడికి అధ్యక్షపదవి అప్పజెప్పడంతో ఇష్టానుసారంగా అవాకులు చెవాకులు పేలుతున్నారని ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఆయనకు సిగ్గు లజ్జ ఉంటే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని విమర్శించారు. రాష్ట్ర, దేశ ప్రజలను మతం పేరుతో విడదీస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూన్నారని అలాంటి బీజేపీ చేతుల్లోంచి రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. బీజేపీ మాటలను ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళ్‌రావునగర్, యూసుఫ్‌గూడ, రహమత్‌నగర్ కార్పొరేటర్లు దేదివ్య విజయ్, రాజ్‌కుమార్ పటేల్, సీఎన్ రెడ్డి, జీటీఎస్ దేవాలయం చైర్మన్ చిన్నరమేష్, ఆయా డివిజన్లకు చెందిన టీఆర్ఎస్ నాయకులు సంతోష్, సంజీవ, కృష్ణమోహన్, మన్సూర్, విజయ్‌కుమార్, వేణుగోపాల్ యాదవ్, విజయ్ సింహా, సిరాజ్, సుబ్బరాజు, జాఫర్‌హుస్సేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ బస్తీ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

**దుండిగల్ :** ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్‌కు నిరసిస్తూ ఉమ్మడి రంగారెడ్డిజిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ తెరాస అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మెడీ, కేంద్రమంత్రి అమిత్‌షాల దిష్టిబొమ్మలను గురువారం గండిమైసమ్మ చౌరస్తాలో దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల ప్రభుత్వాలను అడ్డదారిలో కూల్చి గద్దెనెక్కిన ఘనత బిజెపి పార్టీదన్నారు. బిజెపి అదిష్టానం అవలంబిస్తున్న విధానాలు దేశాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో దశాబ్ద కాలం పోరాడిన తెరాస నేతలను కొనుగోలు చేయాలనుకోవడం హాస్యాస్పదమని హెద్దేవా చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనాలకొని బిజెపి తమ దుర్బుద్ధిని మరోసారి ప్రదర్శించిందని, ఇటువంటి నీచమైన రాజకీయాలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బిజెపి ఆటలు తెలంగాణలో సాగవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, శంకర్‌నాయక్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, భరత్, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

గండిమైసమ్మ చౌరస్తాలో మోడీ,అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేస్తున్న గులాబి శ్రేణులు

# క్రీడలతో సనాతన ధర్మ సందేశం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** క్రీడలతో సనాతన ధర్మం సందేశంలో భాగంగా సేవ్ టెంపుల్స్ భారత్ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ స్ఫూర్తితో జైహింద్ ప్రీమియర్ లీగ్(జేపీఎల్) అధినేత డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లీగ్‌క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీనివాసానంద స్వామి ప్రారంభించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పి.వి. మాధవ్ పాల్గొనగా కార్యక్రమంలో జేపీఎల్ కన్వీనర్ ఫణీంద్ర, డైరెక్టర్స్ ఎ.హేమంత్ శర్మ, మేడికొండ శ్రీనివాస్, డిఎస్.వర్మ, సంచాలకులు పట్టా రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గజల్ శ్రీనివాస్ తదితరులు

# మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్‌కు అభినందన సత్కారం

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మాజీ లోకసభ సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను ఆదర్శ సంస్థల చైర్మన్ వంగాల బాల్‌రాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వంగాల సుజాత, తెలుగు సాహిత్య కళాపీఠం అధినేత చిక్కా రామదాసు, మంజుల గౌడ్, బి.దీపిక, బిసి సంఘాల నాయకులు, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ పాల్గొన్న సందర్భంగా సత్కరించారు.

బూర నర్సయ్యగౌడ్‌ను సత్కరించిన దృశ్యం

సికింద్రాబాద్‌లోని రామ్‌గోపాల్‌పేటలో యాదవులు దున్నపోతుల ఊరేగింపు నిర్వహించిన దృశ్యం

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** అనుమాస్పద రీతిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపిన వివరాల ప్రకారం మోతినగర్ కమ్యూనిటీ హాల్ రాయుడు బిరియాని సెంటర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలపారు. వయసు ఇంచుమించు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండవచ్చునని, అతను భిక్షాటన చేస్తూ తింటూ అక్కడే రోడ్డు సైడ్‌లో నివసించేవాడని అనారోగ్య కారణంగా గానీ లేక ఆహారం సరిగా లేకపోవడం వల్ల గానీ చనిపోయి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సనత్‌నగర్ ఇన్స్పెక్టర్ ముత్తుయాదవ్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నీలం తెలుపు రంగు కలిసిన చొక్కా, ఫార్మల్ నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు తెలిపారు.

# వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చిక్క డపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. స్థానిక ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక ఎస్ఐ ఎస్.సందీప్‌రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 24న నాగమయ్య కుంట వద్ద రోడ్డు దాటుతున్న మిశ్రా అనే వ్యక్తిని అటుగా వస్తున్న టిప్పర్‌ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డ మిశ్రాను పోలీసులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. కాగా టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించా రు. మృతుడు మిశ్రా అని తెలిసిందని, అంతే తప్ప అతడు ఎవరు ఎక్కడి నుంచివచ్చారని, తదితర వివరాలు తెలియరాలేదని, అన్ని గుర్తించినవారు పోలీసుస్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

మృతుడు మిశ్రా

# కర్ణాటక కల్లుగీత కార్మికులకు తెలంగాణ గౌడకల్లుగీత సంఘాల మద్దతు

## - తక్షణమే కర్ణాటకలో కల్లుగీతను పునరుద్ధరించాలి

## - బాలగౌని బాలరాజ్‌గౌడ్

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలోని కల్లుగీత కార్మికులకు తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్ తెలిపారు. తక్షణమే కర్ణాటక రాష్ట్రంలో కల్లుగీత ను పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఆర్య, ఈడిగ రాష్ట్రీయ మహామండలి జాతీయ అధ్యక్షుడు ప్రణవానంద స్వామిజీ ఆధ్వర్యంలో కల్లుగీతను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న పాదయాత్రకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాల్‌రాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్ మాట్లాడారు. కల్లుగీత వృత్తిని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు కుట్రలు చేస్తే సహించేది లేదని అన్నారు. కల్లును నిషేదించిన కర్ణాటక ప్రభుత్వం తీరు సరైంది కాదని, ఆ రాష్ట్రంలో 70లక్షల జనాభా ఉన్న ఈడిగ కులస్తులు కల్లునిషేదం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రంలో కూడా గీతవృత్తిని ప్రోత్సహించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ప్రకటించిన దారిలో నాయకులు బాలగౌని వెంకటేశ్‌గౌడ్, బత్తిని కీర్తి లతాగౌడ్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవానందస్వామి, బాలగౌని బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్

# ఎమ్మెల్యేల కొనుగోలు యత్నంపై నిరసన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** టిఆర్ఎస్‌పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు యత్నించడంపై ఘట్‌కేసర్‌లో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జైతెలంగాణ, బిఆర్ఎస్ జిందాబాద్, మోదీ డౌన్‌డౌన్ అంటూ కేంద్ర ప్రభుత్వానికి, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని కుట్ర చేయడాన్ని తిప్పికొట్టారని రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఒర్వలేక ఎమ్మెల్యేలకు డబ్బు ఎర వేశారని విమర్శించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కడుపొల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, ఎండి.రహిముద్దిన్, నాయకులు మానుక కుమార్, కడుపొల్ల రాజు, రవి, జహంగీర్, ఫయిమ్, జీలాని, సహదేవ్, జగదీష్, విజయ్, భరత్, సుధాకర్, సందీప్‌చారీ తదితరులు పాల్గొన్నారు.

# 'బొప్పన రంగస్థల పురస్కార' ప్రదానం

**చిక్కడపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** జీవిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్, శ్రీ కూచిపూడి నృత్యనిలయం, యవకళా వాహిని సంయుక్త ఆధ్వర్యంలో బొప్పన నరసింహారావు 66వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'బొప్పన రంగస్థల పురస్కార' ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో సాంస్కృతికబంధు, డాక్టర్ అక్కినేని నాటకకళాపరిషత్ అధినేత సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచారి హాజరై ఈ పురస్కారాలను నాటకరంగం నుంచి అంతర్జాతీయ నటులు గుమ్మడి గోపాలకృష్ణ, వీణావాదన రంగంలో రామరాజు లక్ష్మీశ్రీనివాస్(గుంటూరు)లకు అందించి గౌరవించారు. ఇదే కార్యక్రమంలో డాక్టర్ కె.వి.రమణాచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆనందనిలయం' ఆశ్రమానికి బొప్పన సరోజిని, ఆంజనేయులు దంపతులజ్ఞాపకార్థం రూ.50వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త డాక్టర్ చిల్తా రాజశేఖరరెడ్డి, కోట శంకరరావు, డాక్టర్ వనజా ఉదయ్, గుదిబండి వెంకటరెడ్డి పాల్గొనగా సభను యువకళావాహిణి సంస్థ అధినేత, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ నిర్వహించారు. నాట్యవిద్వన్మణి గురు డాక్టర్ భాగవతుల సేతూరామ్ సమర్పణలో 'షిరిడి సాయి నృత్యహారతి' నృత్యరూపకం అద్భుతంగా నిర్వహించారు.

# ఘనంగా సదర్ సమ్మేళనం

**చార్మినార్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** దీపావళి సందర్భంగా బుధవారం రాత్రి పాతబస్తీ లాల్ దర్వాజ చౌరస్తా వద్ద అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. డిసిపి సాయి చైతన్యను యాదవ మహాసభ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ పాతనగరం ప్రతి నిధులుఎస్.వి.గోపీనాథ్ యాదవ్,శైలేందర్ యాదవ్,రాజు యాదవ్,ముఖేష్ యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ :** మోతీనగర్ చౌరస్తాలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగ తర్వాత యాదవులు వేడుకలు నిర్వహించుకుంటారు. మోతీనగర్ చౌరస్తాలో మోతీనగర్ అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతులను ఊరేగింపు నిర్వహించారు. దున్నపోతులను రంగులు, చెమికీలకు అలంకరించి బ్యాండ్ మేలాతో ప్రత్యేకంగా రూపొందించిన వాహనాల్లో దున్నపోతులతో ఊరేగించారు. యాదవులు దున్నపోతులతో చేయించిన విన్యాసాలు చూపరులను ఎంతగానో అలరించాయి. చుట్టుపక్కల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సదర్ ఉత్సవాలను తిలకించారు. ఈ వేడుకల్లో మహేష్ యాదవ్, కన్నా యాదవ్, ఆంజనేయులు యాదవ్, కమలాకర్ యాదవ్, శంకర్ యాదవ్, నాగభూషణం, మాజీ కార్పొరేటర్లు తూముశ్రావణ్‌కుమార్, బాబు రావు, డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం

**నిజాంపేట్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం అయ్యప్ప స్వాములకు బాచుపల్లి బ్రదర్స్‌గా పేరొందిన కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, ఆగం రాజు ముదిరాజ్‌లు బాచుపల్లి శివాలయంలో అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించి 41రోజుల దీక్షలో భాగంగాఅయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం అన్న ప్రసాదం, సాయంకాలం అల్పాహారం అందిస్తున్నామని, అదే విధంగా ఈ సంవత్సరం కూడా 41రోజులు అయ్యప్ప స్వాములకు అన్నసమారాధన కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

స్వాములకు అన్నదానం చేస్తున్న కార్పొరేటర్లు ఆగం రాజు, ఆగం పాండు

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

సైకిల్ ర్యాలీలో సనత్‌నగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సనత్‌నగర్ బస్‌స్టాప్‌లో సైకిల్ ర్యాలీలో సనత్‌నగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సనత్‌నగర్ పోలీస్‌ల ఆధ్వర్యంలో అక్టోబర్ 21 నుండి 28వరకు జరిగే వారోత్సవాల సందర్భంగా 28వ తేదీనా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

# పాతబస్తీలో ఘనంగా సిక్కుల నగర కీర్తన ఊరేగింపు

**చార్మినార్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** చార్‌మహల్ గురుద్వారా ప్రభందక్ కమిటి ఆధ్వర్యంలో గురువారం రాత్రి హైదరాబాద్ పాతనగరంలో సిక్కుల నగర కీర్తన ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. పాతబస్తీతో పాటు జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన సిక్కు మతస్థులు ఊరేగింపులో పాల్గొన్నారు. కుడా స్టేడియంలో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలు జరిగాయి. అనంతరం కుడా స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ నగర కీర్తన ఊరేంగిపు మదీనా, ఫత్తర్‌గట్టి, గుల్జారా హౌస్, చార్‌కమాన్, చార్మినార్, లాడ్‌బజార్, చౌక్, కసారట్ట, మూసా బౌలి మీదుగా చార్‌మహల్‌లోని గురుద్వారాకు చేరుకుంది. సిక్కు యువకులు కత్తుల విన్యాసాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో చార్‌మహల్ గురుద్వారా ప్రబంధక్ కుమిటి ప్రతినిధులు సురేందర్‌సింగ్‌తో పాటు అధిక సంఖ్యలో సిక్కు మత ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం రాత్రి జరిగిన నగర కీర్తన ఊరేగింపు సందర్భం గా పాతబస్తీలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** అమీర్‌పేట జిహెచ్ఎంసి గ్రౌండ్‌లో జికెఆర్ యువసేన క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం బిజెపి నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కుష్బూ సుందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె చేతుల మీదుగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కోఆర్డినేటర్ పాత సునీల్‌కుమార్, నిర్వాహకులు సాయిరాథోడ్, గోవింద్, ప్రశాంత్‌లు ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ వరకు జరుగు ఈ క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నది. ఈ కార్యక్రమంలో కావ్యరెడ్డి , జి.ప్రశాంత్, దయానంద్, వైష్ణవి, మాధవి, సరిత, అశ్విని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న కుష్బూ సుందర్

# ఆల్విన్‌కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అన్నదానం

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో గల శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు సురభి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోపిచారి, ఇమంది వెంకటనరసింహారావు, సంగమేష్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న సురభి రమేష్

# మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన ఖయ్యూమ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ, సహకారశాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఘట్‌కేసర్ ఎఐపిఎంఐ సభ్యులు కలిశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్‌పార్టీ మైనారిటీ నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి మంత్రితో వారు కొద్దిసేపు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో లబ్దిదారులకు ప్రయోజనం కల్గుతుందని సద్వినియోగం చేసుకునేలా

# అభివృద్ధిని చూసి మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపించండి

## మునుగోడు నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తలసాని

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

**వనస్థలిపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో దేశంలోనేఅగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. హస్తినాపురం డివిజన్‌లోని పిండి పుల్లారెడ్డి గార్డెన్‌లో ఎల్‌బి నగర్‌నియోజకవర్గంలో నివాసముంటున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మునుగోడులో జరుగబోయే ఉప ఎన్నికలలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కోట్ల రూపాయల కాంట్రాక్టులకోసం అమ్ముడుపోయిన బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి గుణపాఠం చెప్పాలన్నారు. ఓటమి భయంతోనే టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలుకు బిజెపి ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు.

సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలే మునుగోడులో విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బోడకుంట వెంకటేశ్వర్లు, కర్నాటి విద్యాసాగర్, ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్‌రెడ్డి, ముద్దగౌని లక్ష్మీప్రసన్న, సామ రమణారెడ్డి, జి.వి.సాగర్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, నాయకులు కుంట్లూరు వెంకటేష్‌గౌడ్, ఎవి రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌ను ఎదుర్కొనే దమ్ము లేకే బిజెపి కుతంత్రాలు: అర్కల కామేష్‌రెడ్డి

మోడి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అర్కల కామేష్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణలో రాజకీయంగా టిఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తా లేకనే బిజెపి తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నాలు చేసిందని మీర్‌పేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి ఆరోపించారు. టిఆర్ఎస్‌పై కుట్రలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం బాలాపూర్ చౌరస్తాలో ప్రధాని మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కామేష్‌రెడ్డి మాట్లాడుతూ కాషాయం ముసుగులో కూడా దుర్మార్గమైన పనులు బిజెపి చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. మునుగోడు ఎన్నికలను ప్రభావితం చేయడానికి చేసిన కుయుక్తులు బట్టబయలయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పి.జోజి, పార్టీ ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాస్ నాయక్, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు ధరంకార్ కిశోర్, అబ్బనమోని గోపి యాదవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హయత్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్తః** అంగన్‌వాడీ కేంద్రాలద్వారా ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమె వార్డు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం వంటి వాటిని ఆహారంగా తీసుకుని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఎల్ఓ శ్రీదేవి పాల్గొన్నారు.

# రామంతాపూర్‌లో చట్‌పూజ ఏర్పాట్లు

చట్‌పూజ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

**రామంతాపూర్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో చట్‌పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు రామంతాపూర్ చిన్న చెరువులో చట్‌పూజ ఏర్పాట్లను మున్సిపల్ ఎఇ శ్వేతశ్రీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రామంతాపూర్ గంగాలక్ష్మి భవానీ దేవాలయం వద్ద చట్‌పూజలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈనెల 30, 31 తేదిలలో సాయంత్రం పూజలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో చేసుకునే చట్ పూజలకు ప్రభుత్వం నుంచి తగు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

# బిజెపి కుట్రలను ఖండిస్తూ టీఆర్ఎస్ నేతల ఆందోళన

బిజెపి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పన్నాల, ఇతర నేతలు

వైజయంతి వద్ద ఆందోళనలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు కుట్రలు చేసిన బిజేపీ తీరును నిరసిస్తూ మల్లాపూర్‌లో టీఆర్ఎస్ నేతలు బిజెపి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆగం చేయాలనే కుతంత్రాలతో నలుగురు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కోట్లాది రూపాయలతో ప్రలోభపెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లాకిరణ్ కుమార్, తాండ వాసుదేవ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**నాచారంలో...** టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించడం ధారుణమని నాచారం వైజయంతి వద్ద కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో బిజెపి దిష్టిబొమ్మను దహనం చేసి బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, సువర్ణ, సుగుణాకర్ రావు, చంద్రశేకర్, రామకృష్ణ, రామచందర్, పాండు నాయక్, రమేష్ కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎదుగుదలను టిఆర్ఎస్ సహించడం లేదు: నర్సింహారెడ్డి

కెసిఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బొక్క నర్సింహారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి ఎదుగుదలను చూసి టిఆర్ఎస్ సహించలేకపోతున్నదని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలతో బేర సారాల డ్రామా ఆడించి బిజెపిని రచ్చచేయడానికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ గురువారం మీర్‌పేట్ కార్పొరేషన్ బిజెపి ప్రధాన కార్యదర్శి కోడూరు సోమేశ్వర్ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ప్రజల దృష్టిని మళ్ళించడానికి టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొనుగోలు పేరిట డ్రామా ఆడిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి, ముత్తంగి కరుణానిధి, రాత్లావత్ నీలా రవినాయక్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఎం.భీమ్‌రాజ్, నాయకులు సూల ప్రభాకర్, చవ్వ శ్రవణ్, తుమ్మల రమేష్ ముదిరాజ్, జెడి కుమార్, సిద్దిపేట ప్రభాకర్‌రెడ్డి, కాశీరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు నీచమైన చర్య

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను కుట్రచేసి ప్రలోభాలకు ఎరవేసిన బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతుందని గడ్డి అన్నారం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి విధానాన్ని నిరసిస్తూ గురువారం గడ్డిఅన్నారం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ భవానిప్రవీణ్‌కుమార్, రమణారెడ్డి, బాలసుందరం, తిరుపతి, కృష్ణ, ప్రదీప్‌గౌడ్, విక్కీగౌడ్, నర్సింహ, నారాయణ, మల్లేశ్, పరమేశ్వరి, అరుంధతి, నాగమణి, హసీనా, ఉమ పాల్గొన్నారు.

# సరిహద్దు రాళ్లను తొలగిస్తే కఠిన చర్యలు : ఆర్ఐ బిక్షపతి

**తుర్కయంజాల్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 399లోని ప్రభుత్వ భూమికి గురువారం రెవిన్యూ అధికారులు హద్దురాళ్లను నాటించారు. ఇబ్రహీంపట్నం ఆర్డీఓ వెంకటాచారి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమికి హద్దురాళ్లను ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హద్దురాళ్లను ఎవరైనా తొలగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్వేయర్ సాయి, కృష్ణారెడ్డి, సిబ్బంది బాలరాజు, రాజేందర్, విఆర్ఏ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి : బాబు శ్రీనివాస్

**మలక్‌పేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** ఓల్డ్ మలక్‌పేటలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే ఆపి వేయాలని గ్రేటర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్‌పేటలో ఎటువంటి నిబంధనలను పాటించకుండా 60 గజాలలో 5 అంతస్తుల అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని పేర్కొంటూ బాబు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని జడ్సీ దృష్టికి తీసుకువచ్చామన్నారు. అక్రమ నిర్మాణాలను నిలిపివేసి వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, చౌకి రవికుమార్, విష్ణుదేవ్, శ్రవణ్, రాజుభాయ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయం సలహా మండలి కమిటీ ప్రమాణ స్వీకారం

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** దిల్‌సుఖ్‌నగర్ శ్రీషిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ దేవాలయం నూతన సలహా మండలి కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం దేవాలయం ఆవరణలో నిర్వహించినట్లు చైర్మన్ గుండా మల్లేష్ తెలిపారు. 2 సంవత్సరాల పాటు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. సలహామండలి అధ్యక్షునిగా డాక్టర్ కె.లింగయ్య, సలహామండలి సబ్యులుగా కే.లక్ష్మయ్య, వనం రంగయ్య, వనం యాదయ్య, ఎల్.హనుమంతరావు, ఏ.నరసింహారావు, బి.గంగాధర్ ప్రమాణస్వీకారం చేశారు.

# నీచ రాజకీయాలకు దిగజారిన బిజెపి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** బిజెపి నీచ రాజకీయాలకు దిగజారిపోయిందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. దేశంకోసం, ధర్మం కోసం అంటూ ఆధ్యాత్మిక కేంద్ర పీఠాధిపతుల స్వామిజీలను రప్పించి వారిద్వారా బీజేపీ బ్రోకర్ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ హిందూయిజం ముసుగులో రాజకీయ లబ్దిపొందాలని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు దిగజారడం హేయమైనా చర్యఅన్నారు. బీజేపీ చేసిన అనైతిక చర్య రాజ్యాంగ విరుద్ధమని మండిపడ్డారు. మరో రెండు రోజుల్లో వాస్తవాలు బయటకు వస్తే బీజేపీ నాయకులు నోళ్లు ముసుకుంటారన్నారు.

# ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కరోనా

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి మరోసారి కరోనా సోకింది. బుధవారం నాగోల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రాత్రి జ్వరం రావడంతో గురువారం ఉదయం టెస్ట్ చేయించుకున్నారు. టెస్టు అనంతరం మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లాల్సి ఉండగా వైద్యులు కరోనా పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారించారు. ఐదు రోజులపాటు ఎవరు తనను కలవవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# సిఎం కెసిఆర్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు : ఆజం అలీ

బిజెపి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఆజం అలీ, అనితానాయక్

**మలక్‌పేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బీజేపీ పన్నిన ట్రాప్‌ను తిప్పికొట్టి వారి బండారం బయటపెట్టిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు అభినందనీయమని మలక్‌పేట నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌ఛార్జీ ఆజం అలీ అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలకొనుగోలు వ్యవహారంనిరసిస్తూ మలక్‌పేట నియోజకవర్గంలో ఆజంపురా చమన్ వద్ద ఆ పార్టీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆజం అలీ మాట్లాడుతూ తెలంగాణ సమాజం డబ్బులకు అమ్ముడు పోయేది కాదని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రుజువు చేశారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం నేర్చడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్, వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్, మాజీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు చీదళ్ల రాధ, సాయి భువ నేశ్వరీ, టీఆర్ఎస్ నేతలు లాయక్ అలీ, తీగల అజిత్‌రెడ్డి, మారుతీ, జగన్, షౌకత్ అలీ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిపై కుట్రలకు వేదికగా ప్రగతి భవన్: అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** బిజెపిపై కుట్రలకు ప్రగతి భవన్ వేదిక అవుతున్నదని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. మునుగోడు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందనీ అందుకే బిజెపిపై ఎమ్మెల్యేల బేరసారాల నిందలు మోపుతున్నదని అన్నారు. మొత్తం మీద టిఆర్ఎస్ డ్రామాలు అట్టర్ ఫ్లాఫ్ అయ్యాయని అందెల ఎద్దేవా చేశారు. తెలంగాణలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు.

## ఉప్పల్ సర్కిల్ ఘనంగా సదర్ సమ్మేళనం

**ఉప్పల్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ రాఘవేంద్రనగర్ కాలనీలో యాదవ సంఘం నేత దయాకర్ ఆధ్వర్యంలో గురువారం సదర్ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ యాదవులు ప్రతి ఏటా వైభవంగా చేసుకునే సదర్ ఉత్సవాలు ఆనందోత్సవాలతో చేసుకోవడం అభినందనీయమన్నారు. యాదవ సోదరులు దున్నలతో ప్రదర్శనలు, నృత్యాలు చేయిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలు చేసుకున్నారన్నారు. సదర్ ఉత్సవాలకు తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**కురుమనగర్‌లో....** ఉప్పల్ కురుమనగర్‌లో సదర్ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు దుర్గం నవీన్‌యాదవ్, గోవింద్‌కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించిన సదర్ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ మందముల పరమేశ్వర్‌రెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో యాదవులు సంప్రదాయబద్ధంగా సదర్ సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు.

# మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి భయంతోనే కేసీఆర్ నాటకాలు

హయత్‌నగర్‌లో, పెద్దఅంబర్‌పేటలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిజెపి నాయకులు

**హయత్‌నగర్, అక్టోబరు 27 ప్రభాతవార్తః** మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రధాని, కేంద్ర హోంమంత్రిపై టీఆర్ఎస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని హయత్‌నగర్, మన్సూరాబాద్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఈమేరకు గురువారం హయత్‌నగర్‌లో బీజేపీ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై భైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం కావడంతో కేసీఆర్ తప్పుడు ఆరోపణలతో సినిమా స్క్రిప్టును తయారు చేశారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలకు దిగినా మునుగోడు ఎన్నికలలో బీజేపీ విజయంతో టీఆర్ఎస్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడడం ఖాయమన్నారు. కార్యక్రమంలో హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

**పెద్దఅంబర్‌పేటలో...** బీజేపీ నాయకులపై తప్పుడు ఆరోపణలను నిరసిస్తూనపెద్దఅంబర్‌పేటలో బీజేపీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు సాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్ది శ్రీధర్‌రెడ్డి, నాయకులు గంట ప్రభాకర్‌రెడ్డి, పర్వతి బాల్‌రెడ్డి, పిల్లి శ్రీనివాస్‌యాదవ్, రాజుగౌడ్, కళ్లెం రాహుల్‌రెడ్డి, గంట లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# రాహుల్ భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకం: రాఘవేందర్‌రెడ్డి

రాహుల్‌తో కలిసి భారత్ జోడో పాదయాత్రలో రాఘవేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర చారిత్రాత్మకమని మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. దీపావళి నేపథ్యంలో విరామం అనంతరం తెలంగాణలో గురువారం నుండి పునః ప్రారంభమైన భారత్ జోడో యాత్రలో రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలో రాహుల్ గాంధీతో కలిసి కొద్ది సేపు పాదయాత్ర చేశారు. అనంతరం రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదవులను తృణ ప్రాయంగా భావించే రాహుల్ గాంధీతో కలిసి భారత్ జోడోలో పాల్గొని పాదయాత్ర చేయడం సంతోషాన్నిచ్చిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని స్పష్టం చేశారు.

# బిజెపి అహంకారంతో వ్యవహరిస్తుంది : చిరంజీవి

ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న చిరంజీవి

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అహంకారంతో తెలంగాణా రాష్ట్రాన్ని ఆగం చేయాలనే కుట్రతో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నాగోల్ చౌరస్తాలో టిఆర్ఎస్ నాయకులు మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. హిందువులందరు గౌరవించే ఆధ్యాత్మిక పీఠాధిపతులను సైతం స్వార్థ రాజకీయాల కోసం ఎమ్మెల్యేల కొనుగోలు కోసం వాడుకున్న దుర్మార్గపు బిజెపి దేశాన్ని పాలించడం దురదుష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, గవ్వ శ్యామసుందర్‌రెడ్డి, సుర్వి రాజుగౌడ్, మొగుళ్ళ జగన్మోహన్‌రెడ్డి, దుగుంట్ల నరేష్, కట్ట ఈశ్వరయ్య, శ్యామల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సర్కిల్‌లో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బిజెపి నేతలు

**ఉప్పల్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ కుట్రపూరితమైన డ్రామాలు చేస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి ఆధ్వర్యంలో గురువారం ఉప్పల్ ప్రధాన రహదారిలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి, ఒబిసి అసెంబ్లీ కన్వీనర్ రావుల బాలకృష్ణగౌడ్, మార్నెని పణీందర్, ఈగ లక్ష్మినారాయణ, వర్కల రాజేందర్‌గౌడ్, గొరిగె వెంకటేష్, ఎల్లగోని ప్రకాష్‌గౌడ్, నామ శ్రవన్, దువ్వాల రమేష్, గొరిగె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్‌లో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

మోడీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బన్నాల ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 27 ప్రభాతవార్త :** తెలంగాణ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి బిజెపి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ చిలుకానగర్ డివిజన్ సర్వే ఆఫ్ ఇండియా వద్ద మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. డివిజన్ టిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకత్వం వక్రబుద్ధితో ఎమ్మెల్యేలను కొనుగోలుకు ప్రయత్నిస్తుందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో టిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బజారు జగన్, కొండల్‌రెడ్డి, కె.జగన్, మాస శేఖర్, ప్రతాప్‌రెడ్డి, అబ్బుబాయ్, రామానుజం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కార్పొరేటర్ పవన్

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ సూచించారు. డివిజన్‌లోని న్యూనాగోల్ రోడ్‌నెంబర్ 10లో నిర్మిస్తున్న నూతన పైపులైన్, మారుతినగర్ రోడ్‌నెంబర్ 6లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ గురువారం ఏఈ మాతృనాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు వేసేటప్పుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దుడ్డు సుబ్రమణ్యం, చారి, మధుసుధన్‌రెడ్డి, జ్ఞానకుమార్ పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే టిఆర్ఎస్ కొత్త డ్రామాకు తెర : సామ రంగారెడ్డి

కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

**వనస్థలిపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో 